# తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు

## రూ.7.25 లక్షల వ్యయంతో మంచినీటి పైప్‌లైన్ పనులు ప్రారంభం

అంబర్‌పేట/గోల్నాక, నవంబర్ 27: నల్లకుంట డివిజన్ శారదా పాన్‌షాప్ లేన్, శంకరమఠానికి వెళ్లే దారిలో రూ.7.25 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేస్తున్న తాగునీటి పైప్‌లైన్ పనులను డివిజన్ కార్పొరేటర్ వై.అమృతతో కలిసి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చాలా రోజులుగా ఇక్కడ మంచినీటి సమస్య ఉండడంతో దాన్ని పరిష్కరించేందుకు నూతన పైప్‌లైన్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామన్నారు. పైప్‌లైన్ పనులు పూర్తయితే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. అలాగే నియోజకవర్గంలోని చాలా ప్రాంతాల్లో ఇప్పటికే కొత్తగా మంచినీటి, డ్రైనేజీ పైప్‌లైన్ వ్యవస్థను రూపొందించామన్నారు. దీనికి తోడు ఐదు డివిజన్లలో బీటీ, సీసీ, వీడీసీసీ రోడ్ల నిర్మాణం కూడా చేపట్టామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వనం రమేష్, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు మేడి ప్రసాద్, నాయకులు రమణానాయుడు, భాస్కర్‌గౌడ్, గాలపల్లి శంకర్, వెంకటేశ్‌గౌడ్, ఎస్.మూర్తి, శరత్, ధర్మారావు,రాముయాదవ్, నరేందర్, భూపతినాథ్, ఇర్ఫానా సుల్తానా, లావణ్య, శోభ, క్రిస్టోఫర్, బీజేపీ సీనియర్ నాయకులు మధుయాదవ్, లక్ష్మణ్, కె.జె.బాబు, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

### పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి

నియోజకవర్గ వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జీహెచ్‌ఎంసీ ఇంజినీరింగ్ విభాగం అధికారులతో ఆయన విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ వ్యాప్తంగా కొత్తగా ఏర్పాటు చేస్తున్న రహదారులు, పార్కుల అభివృద్ధి పనుల పురోగతిని ఆయన అడిగి తెలుసుకున్నారు. వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని నియోజకవర్గ వ్యాప్తం గా జరుగుతున్న అభివృద్ధి పనులు మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయడంతో పాటు కొత్త అభివృద్ధి పనులను ప్రణాళికా బద్ధంగా చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు.



అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



మంచినీటి పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, చిత్రంలో నల్లకుంట కార్పొరేటర్ వై.అమృత తదితరులు

## పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

అంబర్‌పేట, నవంబర్ 27: డిసెంబర్ 8న నర్సంపేటలో జరిగే అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మొగిలి ప్రతాప్‌రెడ్డి, బి.భాస్కర్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె.విశ్వనాథ్, ఆరెల్లి కృష్ణ, పీఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు ఎం.సరళ తదితరులు మాట్లాడుతూ అరుణోదయ తన నాలుగు దశాబ్దాల ప్రయాణంలో ఎన్నో త్యాగాలు చేసిందని, ప్రజల సమస్యలపై గానం చేసిందని, ప్రజా ఉద్యమాలకు బాసటగా నిలిచిందన్నారు. రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసి గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి విజయ్, మౌర్య తదితరులు పాల్గొన్నారు.



డీడీ కాలనీలో బాగ్‌అంబర్‌పేట కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి ఇంటికి సమగ్ర కుటుంబ సర్వే నిర్వహిస్తున్న సిబ్బంది బుధవారం వచ్చారు. వారికి కార్పొరేటర్ పూర్తి వివరాలను అందించారు. – అంబర్‌పేట, నవంబర్ 27

## గోల్కొండలో ఆలయాల వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు

మెహిదీపట్నం నవంబర్ 27: ప్రజలకు శాంతి, భద్రతలను అందించడానికి శాయశక్తులా కృషి చేస్తున్నామని గోల్కొండ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పి.సైదులు అన్నారు. బుధవారం గోల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ఆలయాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ సైదులు మాట్లాడుతూ ప్రార్థన స్థలాల వద్ద భద్రతను పెంచడానికి స్థానిక పెద్దలతో సమావేశం నిర్వహించి సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. దానిలో భాగంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.

## ఫుట్‌పాత్ ఆక్రమణలపై స్పెషల్ డ్రైవ్



గోల్నాక, నవంబర్ 27: అంబర్‌పేట ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఫుట్‌పాత్‌లపై ఆక్రమణలు తొలగించారు. బుధవారం ట్రాఫిక్ డీసీపీ అశోక్ కుమార్ నేతృత్వంలో ఏసీపీ సంపత్, అంబర్ పేట ట్రాఫిక్ సీఐ లెనిన్‌బాబుతో పాటు ట్రాఫిక్ పోలీసులు అలీకేఫ్ చౌరస్తా నుంచి గోల్నాక ప్రధాన రహదారిలో జిందా తిలస్మాత్ వరకు ఫుట్ పాత్‌లపై ఏర్పాటు చేసిన దుకాణాలు, బోర్డులు, ఇతర సామగ్రిని తొలగించారు. డీసీపీ అశోక్ కుమార్ మాట్లాడుతూ..ఫుట్‌పాత్ కబ్జాచేస్తే కేసులు నమోదు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



**గ్రంథాలు ఆవిష్కరణ :** తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో తెలంగాణ కవుల సంఘం, కలా సూర్య కల్చరల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బుధవారం రవీంద్రభారతిలో ప్రముఖ కవి రిటైర్డ్ ప్రిన్సిపాల్ జన్వాడ రామస్వామి రచించిన సుందరేశ్వర శతకం, పద్య కవిత మురుమురాలు, ఆధునికాంధ్ర సాహిత్యంలో సంస్కరణ కవిత్వం(సిద్దాంత గ్రంథం) జన్వాడ ఫౌండేషన్ పోస్టర్ ఆవిష్కరణ సభ ఘనంగా నిర్వహించారు.ఈ ఆవిష్కరణ మహోత్సవానికి వక్తలుగా కవి పండితులు వెల్దండ సత్యనారాయణ, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ,సీనియర్ పాత్రికేయులు పాశం యాదగిరి, ప్రముఖ కవి పండితులు సుధామ, కవి విమర్శకులు విహారి, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు నాళేశ్వరం శంకరంలు విచ్చేసి పుస్తకాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డాక్టర్ మామిడి హరికృష్ణ మాట్లాడుతూ జన్వాడ రామస్వామి చాలా అద్భుతమైన పుస్తకాలను రచించారని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో భగవంతరావు,సూతరం వెంకటనారాయణ, పాలపర్తి సంధ్య సంస్థాన్ ,నిర్వాహకులు అనుముల ప్రభాకరాచారి తదితరులు పాల్గొన్నారు.– రవీంద్రభారతి,నవంబర్ 27

## ఆన్‌లైన్‌లో సెట్విన్ కోర్సులు

చార్మినార్, నవంబర్ 27 : నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి సెట్విన్ కృషి చేస్తుందని సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి తెలిపారు. బుధవారం సెట్విన్ కేంద్ర కార్యాలయంలో సెట్విన్ మేనేజింగ్ డైరెక్టర్ వేణుగోపాల్‌రావుతో కలిసి ఆయన మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ సెట్విన్ అధునాతన పద్ధతులతోపాటు మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకుంటూ నిరంతరం కొత్త పంథాలను అనుసరిస్తుందన్నారు. ఇక నుంచి 46 కోర్సులను సైతం ఆన్‌లైన్ ద్వారా విద్యార్థులకు అందిస్తూ మరింత చేరవ కావడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు.ఆన్‌లైన్‌లో త్రీడీ, 2డీ యానిమేషన్ వీడియోల ద్వారా కోర్సును పూర్తి చేసుకోవచ్చని సూచించారు.ఆన్‌లైన్ ద్వారా శిక్షణ పొందిన విద్యార్థులు ఆన్‌లైన్‌లోనూ పరీక్షల్లో పాల్గొనవచ్చనారు.

## పరిసరాలను శుభ్రంగా ఉంచాలి



టోలిచౌకి హకీంపేట్‌లో కొత్త రిక్షాలను ప్రారంభిస్తున్న కార్వాన్ ఎమ్మెల్యే మహ్మద్‌కౌసర్‌మొహినుద్దీన్

మెహిదీపట్నం, నవంబర్ 27 :ప్రజలకు పరిశుభ్రతను అందించడానికి జీహెచ్‌ఎంసీ పారిశుద్ధ్య విభాగం అధికారులు,సిబ్బంది కృషి చేయాలని కార్వాన్ ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. బుధవారం టోలిచౌకి హకీంపేట్‌లో జీహెచ్‌ఎంసీ పారిశుద్ధ్య విభాగంకు మంజూరైన 50 కొత్త రిక్షాలను ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ ప్రారంభించారు. బస్తీలలో,కాలనీలలో చెత్తను ఎప్పటికప్పుడు తరలించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ –13 ఏఎంఓహెచ్ మహ్మద్ ఇర్షాద్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.



**సన్మానం:** కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తున్న ఎస్సై ఏ.మేఘనను బుధవారం మాజీ ఐఏఎస్ అధికారి చిరంజీవులు సన్మానించారు. సేవా యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు రచ్చ శ్రీనివాస్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. – అంబర్‌పేట, నవంబర్ 27



### దీక్షా దివస్‌కు నాయకులు,కార్యకర్తలు తరలి రావాలి

బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 29న నిర్వహించనున్న దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ మంత్రి ,సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. బుధవారం కార్వాన్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కె.సి, శేఖర్‌రెడ్డి మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ నియోజకవర్గంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు పార్టీ కోసం పనిచేయాలని,ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తాను అండగా ఉంటామన్నారు. – మెహిదీపట్నం నవంబర్ 27



### దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలి

కాంగ్రెస్ నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బీఆర్‌ఎస్ పార్టీ చేపట్టిన దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలని దీక్షా దివస్ ఇన్‌చార్జి ఎంఎన్. శ్రీనివాస్, ఆశిష్ కుమార్ యాదవ్‌లు కోరారు. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు చేపట్టిన దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలని కోరుతూ గోషామహల్ నియోజకవర్గంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో బుధవారం సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఎన్. శ్రీనివాస్ మాట్లాడుతూ దీక్షా దివస్‌లో పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. –అబిడ్స్, నవంబర్ 27




డాక్టర్ రాజ్‌నారాయణ్ ముదిరాజ్‌కు సన్మానం

నాలుగు దశాబ్దాలుగా నిర్విరామంగా సమస్యలపై నిరంతరం కృషి చేస్తున్న తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ్ ముదిరాజ్‌కు అమెరికా నార్త్ యూనివర్సిటీ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డును అందుకోవడం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలక్రిష్ణారెడ్డి అన్నారు.ఈ మేరకు ఆయన డాక్టర్ రాజ్‌నారాయణ ముదిరాజ్‌ను శాలువా,జ్ఞాపికతో సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు జస్టిస్ జి చంద్రయ్య,జస్టిస్ పీఎస్ నారాయణ,డాక్టర్ రవితేజ రెడ్డి,డాక్టర్ మేజర్ డీజే సుధా,హైకోర్టు మాజీ ప్రభుత్వ ప్లీడర్ ప్రముఖ న్యాయవాది డీఎల్ పాండు తదితరులు పాల్గొన్నారు.– సుల్తాన్ బజార్,నవంబర్ 27

## అసోసియేట్ ప్రొఫెసర్ శ్రీరామ్‌కు డాక్టరేట్



కాచిగూడ, నవంబర్ 27: కాచిగూడలో నిబద్రుక కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న శ్రీరామ్‌కు డా. బీఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం డాక్టరేట్ పట్టాను ప్రకటించింది. వాణిజ్య విభాగంలో ఆచార్య డి.రవీంద్రనాథ్ సోలోమన్ పర్యవేక్షణలో ఈగల్స్ మోడల్‌ను ఉపయోగించి భారతదేశంలో ఎన్నిక చేయబడిన ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకుల ఆర్థిక ఫలితాల విశ్లేషణపై పరిశోధన గ్రంథా న్ని సమర్పించినందుకు గాను ఈ పట్టాను ప్రకటించింది. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం వాణిజ్య విభాగం డీన్ ఆచార్య ఐ.ఆనంద్‌పవార్, ఆచార్య కిరణ్మయి శ్రీరామ్ ను అభినందించారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మెహిదీపట్నం నవంబర్ 27: విద్యుత్ లైన్‌లలో మరమ్మతుల కారణంగా ఆసిఫ్‌నగర్ విద్యుత్ సబ్‌డివిజన్ పరిధిలోని 11 కేవీ ఉషోదయ కాలనీ ఫీడర్,11 కేవీ శారదానగర్ ఫీడర్,11 కేవీ అన్వర్‌ఉలూం కాలేజ్ ఫీడర్ ప్రాంతాలలో గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మెహిదీపట్నం సీబీడీ ఏడీ ఓ ప్రకటనలో తెలిపారు.

**ఉదయం 10నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు..**

బాలాజీనగర్,సత్యనారాయణ నగర్, మందుల గూడ,ఉషోదయ కాలనీ, ప్రియా కాలనీ,నవోదయ కాలనీ, వీబీజీ గార్డెన్,పూల మార్కెట్,గుడిమల్కాపూర్,శివబాగ్,జయనగర్,శారదానగర్,గుడిమల్కాపూర్ కబడ్డీ స్టేడియం, మహావీర్‌నగర్,మార్కండేయనగర్, ఎల్ఐసీ కాలనీ ప్రాంతాలు

**మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు...**

బడీ మసీద్,ప్రియా థియేటర్,మల్లేపల్లి చౌరస్తా,భారత్ గ్రౌండ్ ప్రాంతాలు

## రిజిస్టర్,స్పీడ్‌పోస్ట్ విలీన ప్రతిపాదన విరమించుకోవాలి



అబిడ్స్ జీపీవో ఎదురుగా భోజన విరామ సమయంలో నిరసన చేస్తున్న పోస్టల్ శాఖ ఉద్యోగులు


సుల్తాన్‌బజార్,నవంబర్ 27: రిజిస్టర్,స్పీడ్ పోస్ట్ విలీన ప్రతిపాదనను తక్షణమే విరమించుకోవాలని పోస్టల్ శాఖ ఆల్ ఇండియా నాయకులు కామ్రేడ్ సురేష్,ముక్తార్ అహ్మద్‌లు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం అబిడ్స్ జనరల్ పోస్టాఫీస్ ఎదురుగా అఖిల భారత ఆర్‌ఎంఎస్, ఎంఎంఎస్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో పోస్టల్ శాఖ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్‌నగర్,మంచిర్యాల సార్టింగ్ కార్యాలయాల్లో ఐసీహెచ్,పీహెచ్‌లను ఏర్పాటు చేయాలన్నారు. ఆర్‌ఎంఎస్‌లను మూసివేయడంతో పాటు సెక్షన్లను నిలిపివేయడం వంటి చర్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు. ఆర్‌టీఎన్‌లకు బదులుగా మెయిల్ మోటార్ సర్వీస్‌లను ప్రారంభించాలఅన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ సెక్రటరీ ముతేష్,కామ్రేడ్లు శివకుమార్,మోహన్ నేనావత్,మాలోత్ సంతోష్, ఆర్‌ఎల్ నారాయణ,లక్ష్మణ్‌తో పాటు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## లైంగిక దాడి కేసులో 10ఏండ్ల జైలు శిక్ష

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, నవంబర్ 27 (నమస్తే తెలంగాణ) : బేగంబజార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన లైంగిక దాడి కేసులో నిందితుడు మహ్మద్ ఇమ్రాన్ (21)కు 10 ఏండ్ల జైలు శిక్షతో పాటు 5వేల జరిమానా విధిస్తూ ప్రత్యేక పోక్సో కోర్టు బుధవారం తీర్పు ప్రకటించింది. పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె.జాఫర్ కథనం ప్రకారం బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు. రెండో అంతస్తులో నివసిస్తున్న నిందితుడు తన కూతుర్ని పెళ్లి చేసుకుంటానని నమ్మించి శారీరంగా దగ్గరయ్యాడని ఫిర్యాదులో వివరించింది. పలుమార్లు తన కూతుర్ని కలిసి శారీరంగా లైంగిక దాడికి పాల్పడడంతో గర్భవతి అయ్యిందని తెలిపింది. బాధితురాలు ఓ పాపకు జన్మనిచ్చిన తర్వాత పెళ్లి చేసుకునేందుకు నిరాకరించడంతో నిందితుడిపై ఫిర్యాదు చేశారు. జరిమానా చెల్లించని సమక్షంలో అదనంగా జైలు శిక్షను అనుభవించాల్సి ఉంటుంది.

## రీవాల్యుయేషన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 27 : ఓయూ దూర విద్యా కేంద్రమైన ప్రొ. జి. రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ద్వారా అందించే పీజీ డిప్లొమా ఇన్ డేటా సైన్స్ కోర్సు పరీక్షా ఫలితాల రీవాల్యుయేషన్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొ.శశికాంత్ తెలిపారు. ఈ కోర్సు మెయిన్, బ్యాక్‌లాగ్ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. విద్యార్థులు తమ మార్కు మెమోలను మూడు వారాల తర్వాత నుంచి సంబంధిత కళాశాలల్లో తీసుకోవాలని సూచించారు. ఈ ఫలితాలపై రీవాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్‌కు రూ.800 చొప్పున చెల్లించి ఈ నెల 30 లోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. రూ.200 అపరాధ రుసుంతో వచ్చే నెల 2 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జవాబు పత్రాల నకలు పొందగోరువారు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి ఈ నెల 30 లోగా తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని పేర్కొన్నారు.



లంగర్‌హౌస్ బాపూనగర్ స్తంభాల మైసమ్మ ఆలయంలో బుధవారం రాత్రి అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం జరిగింది.గురుస్వామి కారింగుల శ్రీనివాస్ గౌడ్ ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాన్ని ఉదయ్‌గౌడ్ మంత్రాలతో నిర్వహించారు. ఈ పూజలో సన్నిధానం గురుస్వాములు సంతోష్‌కుమార్,గోపిగౌడ్,శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. –మెహిదీపట్నం

## విద్య, ఉపాధి అవకాశాల కోసం కృషి

### మహిళా వర్సిటీ వీసీ ప్రొఫెసర్ సూర్య ధనుంజయ్

సుల్తాన్‌బజార్,నవంబర్ 27: విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు ఉపాధి అవకాశాలను అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయం వీసీ ప్రొఫెసర్ సూర్య ధనుంజయ్ పేర్కొన్నారు.ఈ మేరకు బుధవారం కోఠిలోని వర్సిటీ దర్బార్ హాల్‌లో వర్సిటీ హ్యూమన్ క్యాపిటల్ డెవలప్‌మెంట్ సెంటర్,వి క్యూబ్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ సంస్థల సంయుక్తాధ్వర్యంలో హెచ్‌ఆర్ కాన్‌క్లేవ్–2024 కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వారు మాట్లాడుతూ విద్యార్థిలకు ఉపాధి అవకాశాలను అందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో పది మంది విద్యార్థులు హెచ్‌ఆర్ ఉద్యోగాలకి ఎంపిక కావడం అభినందనీయమని అన్నారు.వి క్యూబ్ సాఫ్ట్‌వేర్ సొ ల్యూషన్ డైరెక్టర్ నాగరాజే ష్ మాట్లాడుతూ క్యాంపస్ డ్రైవ్‌లను నిరంతరం కార్పొరేట్,ప్రైవేట్ కళాశాలల్లో నిర్వహిస్తమన్నారు.

ఈ కార్యక్ర మంలో వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ ప్రొఫెసర్ కె సరస్వతమ్మ,డైరెక్టర్ ఆఫ్ అకాడమిక్ అఫైర్స్ డాక్టర్ లోక పావని,హెచ్‌సీడీసీ ఇన్‌చార్జి డాక్టర్ ఓ భవాని,పీఆర్‌వో డాక్టర్ క్రిష్ణతో పాటు హెచ్‌సీడీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



### ఆలోచింపచేసిన 'స్వేచ్ఛ నాటకం'

రసరంజని హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో విశ్వశాంతి కల్చరల్ అసోసియేషన్ హైదరాబాద్ వారు సమర్పించు స్వేచ్ఛ నాటకం రవీంద్రభారతిలో నిర్వహించారు.నాటకం మూలకథ ఎస్.నారాయణ, నాటకీకరణ పరమాత్ముని శివరాం, దర్శకత్వం బీఎమ్‌రెడ్డి వహించిన స్వేచ్ఛ నాటకం వీక్షకులను ఆలోచింపచేసింది.ఈ నాటకానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ,పూర్వ ప్రభుత్వ సలహాదారుడు కే.వి రమణాచారి విచ్చేసి వీక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ మోహన్ సేనాపతి ,రసరంజని సెక్రటరీ కేతినేని నటరాజ్, రామకోటేశ్వరావు పాల్గొన్నారు. – రవీంద్రభారతి

## అత్యాచారం కేసులో తండ్రికి జీవితఖైదు

### బాధితురాలికి 5లక్షల నష్ట పరిహారం..5వేల జరిమానా

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, నవంబర్ 27 (నమస్తే తెలంగాణ) : బండ్లగూడ పోలీసు స్టేషన్‌లో నమోదైన అత్యాచారం కేసులో నిందితుడు సమీ అలీ ఖాన్(37)కు నాంపల్లిలోని ప్రత్యేక పోక్సో కోర్టు జీవిత ఖైదుగా బుధవారం శిక్షను ఖరారు చేస్తూ జడ్జి టి.అనిత సంచలన తీర్పు వెల్లడించారు. బాధిత బాలికకు రూ.5 లక్షలను నష్టపరిహారంగా అందించాలని, 5వేలు జరిమానా చెల్లించాలని తీర్పులో పేర్కొన్నారు. జరిమానా చెల్లించని సమక్షంలో అదనంగా 6నెలల జైలు శిక్షను అనుభవించాల్సి ఉంటుందని వివరించింది. తన కూతురిని అత్యాచారం చేశాడని బాధిత తల్లి 2003లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాంరెడ్డి కథనం ప్రకారం.. 2008లో నిందితుడితో పెళ్లి జరిగిందని, వారికి ముగ్గురు సంతానం. రాత్రి సమయంలో అందరూ నిద్రిస్తున్న సమయంలో పెద్ద కూతురిపై లైంగిక దాడికి పాల్పడినట్టు ఫిర్యాదులో పేర్కొంది. భయంతో విషయాన్ని గోప్యంగా ఉంచినట్టు ఫిర్యాదులో తెలిపింది. పలుమార్లు నిందితుడు లైంగికంగా దాడికి పాల్పడినట్టు తెలిపింది.

మహ్మద్ సాకీర్ విచారణ అధికారిగా సాక్షుల వాంగ్మూలం నమోదు చేసి చార్జిషీట్‌ను కోర్టుకు సమర్పించారు. సుదీర్ఘంగా విచారణ చేపట్టిన కోర్టు నిందితుడు నేరం చేసినట్టు రుజువుకావడంతో శిక్షను ఖరారు చేసింది.

**PUBLIC NOTICE**

The general public is hereby informed that my client **Mr. SURESH SINGH S/o Mr. SHIVANATH SINGH**, R/o H.No. 14-15, KUMMARI VIDI, KOTHAKOTA VILLAGE AND MANDAL MAHABUBNAGAR DIST.TELANGANA STATE. is Inter to Agreement Of Sale Paid the Advance amount **purchase the Property Shop bearing GHMC No. 15-5-334/3, 15-5-334/4,15-5-334/5, and rear side portion bearing GHMC No. 15-5-33, & 334 (Part), admeasuring 94.29 Sq.yards or 78.91 Sq.meters, Situated at Osman Shahi, Hyderabad, Telangana State**. with the Owners **Mrs. RUBY GUPTA W/o LATE. RAKESH KUMAR GUPTA**, And Others R/o Hyderabad, Telangana State. If any person(s) having any right, interest or claim over the said property may contact the undersigned within (07) days from the date hereof with relevant documents, failing which sale deed would be executed and objections if any, received thereafter will not be entertained and deemed to have been waived.

Dt: 27/11/2024

**T.D.S. ASSOCIATES.**
**(C/O DHIRENDRA SINGH Advocate)-**
**MOHAMMED SHUJAUDDIN @ WASEEM**
Shop No.5-6-3/24, MIM Building Darrusalam, Aghapura, Hyderabad.T.S.
**9490932931, 9490467867.**